నిజం మా నైజం..!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 317 | ఆదివారం, 12 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-







## వాట్సాప్‌లో.. మీ సేవలు

## సెల్‌ఫోన్ నుంచే రిజిస్ట్రేషన్

4

మీసేవ వాట్సప్ సేవల విస్తరణ.. స్థిరాస్తులు, భూముల వివరాలు అన్నీ అక్కడే

అందుబాటులోకి తెచ్చిన తెలంగాణ సర్కార్

తెలంగాణలో పౌర సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు 'మీసేవ వాట్సప్' సేవలను విస్తరించారు. ఇకపై స్థిరాస్తులు, భూములకు సంబంధించిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సేవలను ప్రజలు తమ మొబైల్ నుంచే సులభంగా పొందవచ్చు. ఇప్పటికే జనన, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పోలీస్ చలాన్లు.. విద్యుత్ బిల్లుల వంటి సేవలు ఈ ప్లాట్‌ఫామ్‌పై అందుబాటులో ఉండగా, తాజాగా రిజిస్ట్రేషన్ల శాఖ సేవలను కూడా దీనికి జోడించినట్లు మీసేవ కమిషనర్ టి. రవికిరణ్ వెల్లడించారు.



## కబ్జాలకు.. పేటెంట్!

### అక్రమ లేఅవుట్లకు కేరాఫ్ ముఖీమ్

- నల్లకోటు వేసుకున్న రౌడీ షీటర్.. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు హాంఫట్
- న్యాయవాది ముఖీమ్ అక్రమాల చిట్టా చాంతాడంత
- ఆయనపై ఇప్పటికే 19 క్రిమినల్ కేసులు
- ప్రభుత్వ అధికారులకూ బెదిరింపులు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు చాలెంజ్ విసిరిన ఘనుడు
- పక్కా ఆధారాలతో ముఖీమ్ గెస్ట్ హౌజ్ కూల్చివేత

3

అతడో నల్లకోటు వేసుకున్న కబ్జా కోరు.. ఆపై రౌడీ షీటర్ కూడా.. ఎక్కడ ఖాళీస్థలం కనిపించినా గద్దలా వాలిపోవడం అతడికి అలవాటు.. మియాపూర్, అమీన్ పూర్, బీరంగూడ, కృష్ణారెడ్డిపేటలో ఉన్న ఇనాం భూములు, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన హైకోర్టు న్యాయవాది ముఖీమ్ చరిత్ర చిట్టా చాలా పెద్దదే.. ఆయన కన్ను ఐలాపురం తండాలో ఇనాం భూములపై పడింది.. తన తమ్ముడి సాయంతో అక్కడ 800ఎకరాలను స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు. అందులో తన కోసం రాజభవనం వంటి ఓ గెస్ట్ హౌజ్ కట్టుకున్నాడు.. ఇక ఆరంతస్థుల అపార్ట్‌మెంట్ కట్టేశాడు.. మిగిలిన భూమిని ప్లాట్‌గా చేసి అమ్మేశాడు.. ఈ భూములు తనవేనంటూ పేర్కొని దమ్ముంటే తన నిర్మాణాలను కూల్చాలని ఏకంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కే సవాల్ విసిరాడు.. దీనిపై ప్రభుత్వం కోర్టుకు వెళ్లగా యథాతథ స్థితి కొనసాగించవలసిందిగా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయినా.. ముఖీమ్ కబ్జాల పర్వం ఆగలేదు.. దీంతో శనివారం హైడ్రా రంగంలోకి దిగి.. ముఖీమ్ కబ్జాలకు మంగళం పాడింది.

వాస్తవ తెలంగాణ :

## జీహెచ్ఎంసీలో అవినీతికి ముఖ్యమంత్రే బాధ్యులు

- సీఎం అనుచరులకు నామినేషన్ పద్ధతిలో టెండర్లు
- జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలో పనులన్నీ టెండర్ల ద్వారానే ఇవ్వాలి
- బ్లాక్‌మెయిల్ దందా ఆపకపోతే ఈడీకి ఫిర్యాదు చేస్తాం
- కమీషన్ల కోసమే కాళేశ్వరం మరమ్మతులు
- మహిళ బిల్లుకు 2011 జనాభా లెక్కల ప్రతిపాదిక... మోసమే :కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. టెండర్లు లేకుండానే కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్ట్ లను తన అనుచరులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాదాపుగా రూ.1,148 కోట్ల కాంట్రాక్టులను నామినేషన్ పద్ధతిలో ఇచ్చారని కవిత చెప్పారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలో జరుగుతున్న అవినీతిపై శుక్రవారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. (మిగతా 3లో..)

## 20న మోతిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



**హైదరాబాద్:వాస్తవతెలంగాణ** జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

## రేపు ఇంటర్ ఫలితాలు..



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** : మొదటి, రెండవ సంవత్సర పరీక్షల ఫలితాలను రేపు (ఆదివారం) మధ్యాహ్నం 12:30 గంటలకు విడుదల చేయనున్నట్లు బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటించారు. ఈ ఏడాది సుమారు 9.5 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ gbie.cgg.gov.in ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. కాగా సీఎం రేవంత్ చేతుల మీదుగా ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## 14న వైశాఖి వేడుకలకు రండి



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** అమీర్‌పేట్ గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో ఈనెల 14న ఘనంగా నిర్వహించనున్న ఖల్సా సాజన దివస్ -- వైశాఖి' వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను గురుద్వారా ప్రతినిధులు ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్‌లో అమీర్‌పేట్ గురుద్వారా కమిటీ అధ్యక్షులు ఎస్ దర్శన్ సింగ్ ఆధ్వర్యంలోని బృందం కేటీఆర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. వైశాఖి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను వారికి అందజేసింది. (మిగతా 3లో..)

## పార్లమెంట్ ప్రాంగణంలో జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళ్లు



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** :మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా పార్లమెంట్ ప్రాంగణంలోని 'ప్రేరణ స్థల్'లో ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి మోడీ, రాహుల్ గాంధీ నివాళులర్పించారు. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపాధ్యక్షుడు సీపీ రాధాకృష్ణన్ నివాళులర్పించగా.. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మహాత్మా జ్యోతిబా పూలే 199వ వర్ధంతి వేడుకల్లో విఠల్ నాయక్



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సైనికాపురి చౌరస్తా మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ – ఈరోజు మహాత్మ జ్యోతిరావు జయంతిని పురస్కరించుకుని కాప్రా డివిజన్ నాయకులతో కాంగ్రెస్ కలిసి సైనిక్పురిలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగిందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని, స్త్రీ విద్యా హక్కుల కోసం, కుల నిర్మూలన కోసం పోరాటం చేశారన్నారు. బాల్య వివాహాలను అడ్డుకొని, వితంతు వివాహం ప్రోత్సహించారు. మూడ విశ్వాసాలను వ్యతిరేకించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి, జి.సత్యనారాయణ, అల్లం రాకేష్ యాదవ్,టిల్లు యాదవ్ తోటకూర శ్రీకాంత్,కె రాజు మరియు కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు బి మనోజ్ కుమార్, విజయ్, దయాకర్,శశి, కన్నా, భరత్ తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో ఎంపీ ఈటెల రాజేందర్, వంశీ రాజ్ మల్లేష్,నాయకులు..







**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సైనిక్ పూరి చౌరస్తలోని మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు రచయిత. కుల వివక్ష, అంటరానితనంపై పోరాడుతూ, మహిళలు మరియు అణగారిన వర్గాల విద్య, సాధికారత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు. ఈ రోజు మహిళలకు ప్రత్యేక కోటా కల్పించబడింది అంటే అది మహాత్మా జ్యోతిరావు పూలే పోరాట ఫలితమే అని పూలే సంస్కరణలను , పూలే ను కొనియాడారు. 199వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు వంశీ రాజ్ మల్లేష్, వంశీరాజ్ రాజు, నవీన్ నాగపూరి బిజెవైఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మరియు కాప్రా బీజేపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పూలే అభిమానులు,వక్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో అదరపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ , వివిధ కుల సంఘాల నాయకులలతో కలిసి కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులు అర్పించారు. లిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు.దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని అన్నారు. అంతకుముందు వివిధ కుల సంఘాల నాయకులు జ్యోతిబాపూలే గొప్పదనాన్ని వివరిస్తూ వక్తలు తమ సందేశాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నైపుణ్యాల పెంపుదలకు కృషి






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో విద్యార్థులలో వివిధ కార్యక్రమాల ద్వారా వారిలో ఉన్న అంతర్గత నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయడం జరుగుచున్నదని విద్యార్థి పేరెంట్ మీటింగ్ లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు.తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధిని వారు సాధించుటకు వివిధ రకాల కార్యక్రమాలను రూపొందించి అమలుపరచడం జరుగుతున్నదని, విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు నిరంతరం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాల 4000 మందికి పైగా విద్యార్థులతో తెలంగాణలోనే ప్రధానమైన కళాశాలని, కళాశాలలో కంప్యూటర్ మరియు సైన్స్ విభాగాలకు సంబంధించి ప్రత్యేక లాబరేటరీ సదుపాయాలు ఉన్నాయని ,టీఎస్ కేసి ద్వారా ఆంగ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కళాశాలలో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాగాల ద్వారా విద్యార్థుల మూర్తిమత్వ వికాసాన్ని పెంపొందించుటకు కృషి జరుగుతుందని తెలిపినారు. తల్లిదండ్రులు తమ విద్యార్థులు ఏ విధంగా కళాశాలకు వెళుతున్నారో, చదువుతున్నారో చూడాలని తెలిపినారు. తారా కళాశాల నుండి 11 మంది విద్యార్థులు రిపబ్లిక్ డే పరేడ్ కు, నలుగురు విద్యార్థులు జాతీయ సమైక్యత శిబిరాలకు, నలుగురు విద్యార్థులు అంతర్ రాష్ట్ర యువజన క్యాంపులకు, ఒక విద్యార్థిని ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు, ఐదు మంది విద్యార్థులు లోకల్ రిపబ్లిక్ పరేడ్ క్యాంపులకు ఎంపిక కావడమే కాకుండా తమ కళాశాలలో చదివిన విద్యార్థులు ఈ సంవత్సరం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో ఉద్యోగాలను కూడా సంపాదించడం జరిగిందని తెలిపినారు. కళాశాలలో విద్యార్థులు విద్యను అభ్యసించుటకు అన్ని రకాల సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉన్నారని, సైన్స్ విద్యార్థులకు లేబరేటరీ సదుపాయాలు ఉన్నాయని, విద్యార్థులు తమ పిల్లలను తారా కళాశాలలో చేర్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపకులు డాక్టర్ సరోజినీ చక్రవర్తి, డాక్టర్ సుజాత, డాక్టర్ సుచిత్ర సింగ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందము, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షల పరిశీలన ఎన్.శంకర్ మండల విద్యాధికారి







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సం గారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ప్రాథ మికోన్నత పాఠశాలలు సూరారం మరియు ఎల్లారం పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షలు ఎస్.ఏ-2 ను పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.రాష్ట్ర ఉన్నత విద్యాశాఖా ఆదేశం ప్రకారం వార్షిక పరీక్షలను షెడ్యూల్ ను పకడ్బందీగా నిర్వహిం చాలని తెలిపారు. హెచ్.ఎం మరియు టీచర్స్ 1ను ండి 7వ తరగతి విద్యార్థుల పరీక్షా సమయం ఉదయం 9గంటల నుండి 11:30 నిమి షాల వరకు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పరీక్ష సమయం పాటించకుండా విద్యార్థులకు త్వరగా పరీక్షలు నిర్వహించారని గమనించడం జరిగిందని, ఈ విధంగా చేయరా దని,విద్యార్థులు కూడా పరీక్షల నియమాలను పాటించేలా చూడాలని తెలిపారు, పరీక్ష పూర్తి అయిన వెంటనే, తర్వాత వ్రాసే విషయాన్ని(సబ్జెక్ట్) చదివిం చాలని హెచ్.ఎం మరి యు టీచర్స్ కు సూచించడం జరిగిందని, మండల ంలో గల ప్రతి పాఠశాలలో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా, సమయపాలన పాటించాలని తెలిపారు, విద్యార్థులను 12: 30 నిమిషాల ముందే పాఠశాల నుండి విద్యార్థులను పంపకూడదని, విద్యార్థులు తరపున తల్లిదండ్రులు వచ్చి హెచ్.ఎం అనుమతి తీసుకున్న తర్వాతనే పాఠశాల నుండి పంపించాలని తెలిపారు. మధ్యాహ్నం 12:30 కు మధ్యాహ్నా భోజనం పెట్టాలని,ఇదే విధంగా మండ లంలోని అన్ని పాఠశాలల్లో వార్షిక పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని, కొన్ని పాఠశాలలో సమయ సారిణి పాటించడం లేదని, కచ్చితంగా పరీక్షల నియమాలను అమలు చేయాలని, లేని యెడల శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్.ఎం మరియు టీచర్స్ కు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివశంకర్, బస్వరాజు, టీచర్స్, ఎంఆర్సి స్టాఫ్ అక్బర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.



# కబ్జాలకు.. పేటెంట్!

- నల్లకోటు వేసుకున్న రౌడీ షీటర్
- ఖాళీ స్థలం కనిపిస్తే చాలు హాంఫట్
- న్యాయవాది ముఖీమ్ అక్రమాల చిట్టా చాంతాడంత
- అయనపై ఇప్పటికే 19 క్రిమినల్ కేసులు
- ప్రభుత్వ అధికారులకూ బెదిరింపులు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు చాలెంజ్ విసిరిన ఘనుడు
- పక్కా ఆధారాలతో ముఖీమ్ గెస్ట్ హౌజ్ కూల్చివేత

## అక్రమ లేఅవుట్లకు కేరాఫ్ ముఖీమ్

అతడో నల్లకోటు వేసుకున్న కబ్జా కోరు.. ఆపై రౌడీ షీటర్ కూడా. ఎక్కడ ఖాళీస్థలం కనిపించినా గద్దలా వాలిపోవడం అతడి అలవాటు.. మియాపూర్. అమీన్ పూర్. జీరంగూడ. కృష్ణారెడ్డిపేటలో ఉన్న ఈనాం భూములు, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన హైకోర్టు న్యాయవాది ముఖీమ్ చరిత్ర చిట్టా చాలా పెద్దదే.. ఆయన కన్ను ఇలాపురం తండాలో ఇనాం భూములపై పడింది.. తన తమ్ముడి సాయంతో అక్కడ 800ఎకరాలను స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు. అందులో తన కోసం రాజభవనం వంటి ఓ గెస్ట్ హౌజ్ కట్టుకున్నాడు.. ఇక అరంతస్థుల అపార్ట్‌మెంట్ కట్టేశాడు.. మిగిలిన భూమిని ప్లాట్‌గా చేసి అమ్మేశాడు.. ఈ భూములు తనవేనంటూ పేర్కొని దమ్ముంటే తన నిర్మాణాలను కూల్చాలని ఏకంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కే సవాల్ విసిరాడు.. దీనిపై ప్రభుత్వం కోర్టుకు వెళ్లగా యథాతథ స్థితి కొనసాగించవలసిందిగా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయినా.. ముఖీమ్ కబ్జాల పర్వం ఆగలేదు.. దీంతో శనివారం హైడ్రా రంగంలోకి దిగి ముఖీమ్ కబ్జాలకు మంగళం పాడింది.. ఇదిలా ఉంటే హైడ్రా చర్యలపై ముఖీమ్‌ను ప్రశ్నించేందుకు మీడియా ప్రతినిధులు ఫోన్ చేయగా అవుటాఫ్ కవరేజ్ ఏరియా అనే సమాధానం వచ్చింది.

వాస్తవ తెలంగాణ

### ముఖీమ్ నేర చరిత్ర ఇదే ..

ఎంఏ ముఖీంపై 19కి కేసులు నమోదైనట్టు సమాచారం. నటోరియస్ క్రిమినల్‌గా కేసు నమోదు.

- ప్రజాప్రతినిధులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ ప్రభుత్వ భూమిని ఇష్టానుసారం అమ్ముకుని వందల కోట్లు పోగేసుకున్న ఘనుడు
- వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ ప్రభుత్వ భూమిని తెగనమ్మి వందల కోట్ల రూపాయిలు సొమ్ముచేసుకున్న వైనం ముఖీంది.
- ప్రభుత్వ భూమిని ఇష్టానుసారం తెగనమ్మి సొమ్ము చేసుకున్న డబ్బులతో ఇతర రాష్ట్రాల్లో ఆస్తులు సమకూర్చుకుంటున్నటు సమాచారం.
- మాధాపూర్‌లో 12 ఎకరాలకు సంబంధించిన విషయంలో ముఖీం మీద మోస్ట్ నటోరియస్ క్రిమినల్ కేసులు ఉన్నాయి.
- డబుల్ మర్డర్ కేసుతో పాటు.. అటెంప్ట్ టు మర్డర్ కేసు కూడా ముఖీంపై నమోదై ఉంది.
- ఎమ్మార్వోను బెదిరించినందుకు ఒకకేసు నమోదైతే.. లేఔట్‌లోని ప్లాట్లు చూడడానికి వచ్చిన వారిని బెదిరించారంటూ రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది.
- ముఖీం మీద ఉన్న కేసుల నేపథ్యంలో అతని గన్ లైసెన్సును కూడా పోలీసులు రద్దు చేశారు. గన్‌ను కూడా తీసుకున్నారు.
- రాజగోపాల్‌నగర్ కాలనీలో ముఖీం అమ్మేసిన ప్లాట్లలో కట్టిన ఇళ్లను, దుకాణాలను మొత్తం 250 వరకూ అప్పటి రెవెన్యూ అధికారులు 2023లో కూల్చేశారు.
- యథాతథ స్థితిని కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ.. ముఖీం అక్కడ భూములను తెగనమ్మి సొమ్ము చేసుకున్నాడు. గజం రూ. 10 వేల నుంచి 30 వేల చొప్పున 300ల ఎకరాల వరకూ అమ్మేసి సొమ్ము చేసుకున్నాడు.



# 14న వైశాఖి వేడుకలకు రండి

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 14న మధ్యాహ్నం 1.30 గంటలకు అమీర్‌పేట్‌లోని శ్రీ గురు గోవింద్ సింగ్‌జీ మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (మున్సిపల్ ప్లే గ్రౌండ్స్)లో జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని వారు కోరారు. పంజాబ్ నుంచి విచ్చేసిన ప్రముఖ మత ప్రచారకుల చేత గుర్బానీ కీర్తనలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని వివరించారు. ఈ వేడుకలకు సుమారు ఎనిమిది వేల నుంచి 8,500 మంది భక్తులు హాజరవుతారని కమిటీ ప్రతినిధులు తెలిపారు. సిక్కు సమాజం అత్యంత పవిత్రంగా జరుపుకునే ఈ పండుగలో పాల్గొని గురు సాహెబ్ ఆశీస్సులు తీసుకోవాలని కేటీఆర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా సాహెబ్ అమీర్‌పేట్ కమిటీ సభ్యులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

**రేపు మంచిర్యాల పర్యటనకు కేటీఆర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆ జిల్లా స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఉదయం 11 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనకు సంబంధించి శుక్రవారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కలిసి ఆహ్వానించారు. ఎన్నో ఒడిదుడుకులు, బెదిరింపులు, ప్రలోభాలకు లొంగకుండా పార్టీకి కట్టుబడి ఉన్న క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్మెన్, సభ్యులను కేటీఆర్ సన్మానిస్తారు. అదేరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కుమార్తె వివాహ వేడుకకు హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నం 1:30 గంటలకు క్యాతన్‌పల్లిలోని బాల్క సుమన్ నివాసంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడతారు. అదే సమయంలో పలు సంఘాల నాయకులను ఆయన కలుస్తారు.

# పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం లోని మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదాశివపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుత మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి వీరేశం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ,కౌన్సిలర్ లు నసీర్, నాగుల మానెమ్మ విజయ్ నాయకులు ముబీన్, ఖాజా లతీఫ్ రాజు జబ్బర్ ప్రవీణ్ వాహాబ్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీలో అవినీతికి ముఖ్యమంత్రే బాధ్యులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.5 లక్షలకు మించిన పనికి టెండర్లు పిలవాలని నిబంధనలను గుర్తుచేశారు. ఆ నిబంధనలు పాటించకపోవడం తెలంగాణ స్టేట్ ఫైనాన్షియల్ కోడ్‌ను ఉల్లంఘించటమేనని చెప్పారు. టెండర్లు లేకుండా కాంట్రాక్ట్ ఇవ్వవద్దని 2023లో ఏర్పాటైన కమిటీ కూడా స్పష్టం చేసిందని కవిత తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.480 కోట్ల పనులను కట్టబెట్టిందనీ, రేవంత్ రెడ్డి సర్కార్ దాన్ని కొనసాగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్ పద్దతిలో ఇచ్చిన పనులను వెంటనే రద్దు చేసి టెండర్ల ద్వారా కాంట్రాక్ట్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నామినేషన్ పద్దతిలో ప్రభుత్వం పిలిచిన డిపార్ట్ మెంట్లలో స్కిల్డ్ లేబర్ ఉంటే వారికి కూడా జీతాల్లో అన్యాయం చేస్తున్నారన్నారని తెలిపారు. రూ.23 వేలకు పైగా వారికి జీతాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.13 వేలు ఇస్తున్నారని చెప్పారు. మొక్కల పెంపకాలు, పంపకాలు, కొనుగోళ్లలో కూడా భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని కవిత ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డు కు సంబంధించిన ఓ కంపెనీపై వేసిన సిట్ ఏమైందని కవిత ప్రశ్నించారు. ముఖ్యమంత్రితో సిట్టింగ్ అవటంతో ఆ సిట్‌ను పత్తా లేకుండా చేశారా? అని అనుమానం వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డును కాంట్రాక్టర్‌కు అప్పగించి, అక్కడి మెయింటెనెన్స్‌ను ప్రభుత్వం చేస్తుండటం అత్యంత దారుణమని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో రూ.35 వేల కోట్ల రూపాయల విలువైన భూములను విక్రయించి హైదరాబాద్ అభివృద్ధికి రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. హైడ్రా పేరుతో ఇప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపారులను హడలెత్తించటమే కాకుండా చదరపు అడుగుకు 150 రూపాయలంటూ వారి వద్ద వసూలు చేస్తున్నారని కవిత విమర్శించారు. వీటికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. వెంటనే ఈ బ్లాక్ మెయిల్ దందా ఆపకపోతే ఈడీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావటాన్ని స్వాగతిస్తున్నామని కవిత తెలిపారు. అయితే కమీషన్ల కక్కుర్తి కోసం కాకుండా చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. కాళేశ్వరం ఫెయిల్ అయ్యిందని చెప్పేందుకు ఎనిమిదిన్నర లక్షల ఎకరాల భూమిని ఎండబెట్టిన కర్నోటక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం మరమ్మతులను ఈ ప్రభుత్వం చేపడుతున్నట్టుగా తాను భావిస్తున్నానని అన్నారు. కాళేశ్వరం ప్రయోజనాలను రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**బీజేపీది మోసపూరిత వైఖరి** మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో బీజేపీ మోసపూరితంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. బిల్లు అమలుకు 2011 జనాభా లెక్కలను ప్రతిపాదికకగా తీసుకోవటం అన్యాయమన్నారు. 2027 జన గణనలో బీసీ గణన కూడా చేపట్టనున్న నేపథ్యంలో అప్పటి వరకు వేచి ఉండాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్ సభ ఎన్నికలు సహా, 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు అన్యాయం జరిగిందని చెప్పారు. 2027 జన గణన తర్వాతనే మహిళా బిల్లు అమలు చేయాలని...అదే విధంగా ఓబీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై బీసీ మహిళలంతా కూడా పోరాటానికి సిద్ధం కావాలని కవిత పిలుపునిచ్చారు. మహిళ రిజర్వేషన్ డ్రాఫ్ట్ బిల్లును కూడా తాము పరిశీలిస్తామని చెప్పారు. అవసరమైతే ఢిల్లీకి కూడా వెళ్తామని తెలిపారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తన గురించి పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎవరో మద్దతిస్తే బతుకుతానని మాట్లాడటమంటే అది పురుషాహంకారమేనని మండిపడ్డారు. తాను తెలంగాణ ఉద్యమంలో రాటుదేలి ప్రజల మధ్యలో పని చేశానని చెప్పారు. ఇప్పుడు కూడా ప్రజల కోసం పని చేసేందుకు వచ్చానని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలు స్వయంప్రతిపత్తితో సొంతంగా ఆలోచించే సత్తా ఉన్నవారని అన్నారు.

**సభ ఏర్పాట్ల పర్యవేక్షణకు 21 కమిటీలు**

ఈ నెల 25న జరగనున్న పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్ల పర్యవేక్షణకు 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. ఒక్కో కమిటీలో 30 మంది సభ్యులుంటారని తెలిపారు. అదే విధంగా 500 మంది వాలంటీర్లు ఉంటారన్నారు. ట్రాఫిక్ సమస్యలు, సభ ఏర్పాట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వారంతా కో ఆర్డినేట్ చేసుకుంటారన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు పూలే..

## మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ కొనియాడారు. శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జ్యోతిబా పూలే చూపిన మార్గంలో నడుస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమాన న్యాయం అందాలంటే సామాజిక న్యాయం ద్వారానే సాధ్యమని నమ్మి, ఆ దిశగా పోరాడిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి,అకిరెడ్డి. కృష్ణారెడ్డి, న్యాయవాది జీవన్ రావు,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు,కోకన్వీనర్ లు కిష్టా గౌడ్,లింగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దీపక్ కుమార్, గౌస్, పార్టీ నాయకులు ప్రభు రెడ్డి, సురేందర్ గౌడ్,మాయ మల్లేశం, ఆర్కే. శ్రీనివాస్,కిశోర్ కుమార్, చంద్రశేఖర్ గౌడ్,గట్టేష్,ఇస్మాయిల్, సునీల్,సంతోష్,సాయి కుమార్, బాలరాజు,నరేందర్,శంకర్, నవీన్,కనక చారి,కిరణ్,స్వామి నాయక్ ఎంబిపూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్‌లో మీ సేవలు

## సెల్‌ఫోన్ నుంచే రిజిస్ట్రేషన్

- మీసేవ వాట్సప్ సేవల విస్తరణ
- స్థిరాస్తులు, భూముల వివరాలు అన్నీ అక్కడే
- అందుబాటులోకి తెచ్చిన తెలంగాణ సర్కార్




**వాస్తవ తెలంగాణ :** రాష్ట్రంలో పౌర సేవలను మరింత చేరువ చేసేందుకు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు 'మీసేవ వాట్సప్' సేవలను విస్తరించారు. ఇకపై స్థిరాస్తులు, భూములకు సంబంధించిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సేవలను ప్రజలు తమ మొబైల్ నుండే సులభంగా పొందవచ్చు. ఇప్పటికే జనన, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పోలీస్ చలాన్లు మరియు విద్యుత్ బిల్లుల వంటి సేవలు ఈ ప్లాట్‌ఫామ్‌పై అందుబాటులో ఉండగా, తాజాగా రిజిస్ట్రేషన్ల శాఖ సేవలను కూడా దీనికి జోడించినట్లు మీసేవ కమిషనర్ టి. రవికిరణ్ వెల్లడించారు. ఈ సేవలను పొందాలనుకునే వారు 80969 58096 నంబరును తమ ఫోన్‌లో సేవ్ చేసుకొని, వాట్సప్‌లో 'హాయ్' అని మెసేజ్ పంపాలి. అనంతరం అవసరమైన వివరాలను నమోదు చేసి, ఆన్‌లైన్‌లో నిర్ణీత రుసుము చెల్లిస్తే సరిపోతుంది. ముఖ్యంగా ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్) కోసం దరఖాస్తు చేసుకుంటే, సబ్ రిజిస్ట్రార్ ఆమోదం పొందిన తర్వాత సర్టిఫైడ్ కాపీ నేరుగా వాట్సప్‌కే వస్తుంది. అపరాధ రుసుము లేదా డెఫిసిట్ స్టాంపు డ్యూటీ వంటి చెల్లింపులు చేసిన వారు, ఆ తర్వాత సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి పత్రాలను స్వీకరించవచ్చు. రిజిస్ట్రేషన్లతో పాటు స్టాంపుల కొనుగోలు, ఫ్రాంకింగ్, సొసైటీలు ఫర్మ్‌ల రిజిస్ట్రేషన్ మరియు సమాచార హక్కు చట్టం దరఖాస్తులు కూడా ఈ వాట్సప్ సేవ ద్వారా సమర్పించవచ్చు. ఈ డిజిటల్ విధానం వల్ల ప్రజలకు సమయం ఆదా అవ్వడమే కాకుండా, కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది.

# మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని ధ్యాన్చంద్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహానికి కలెక్టర్‌లి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా ఫులే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన రవి రాజ్ రాథోడ్ ...



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మహనీయ సామాజిక సంస్కర్త, విద్యా ప్రేరణదాత మహాత్మా జ్యోతిబా ఫులే జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా మహాత్మా ఫులే చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. అనంతరం రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా ఫులే సమాజంలో సమానత్వం స్థాపనకు, విద్యా విస్తరణకు చేసిన కృషి అపారమని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యాభివృద్ధి, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, నేటి యువత మహాత్మా ఫులే అడుగుజాడల్లో నడవాలని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాల నుండి ప్రేరణ పొందాలని సూచించారు. విద్యనే శక్తిగా తీసుకుని సమాజంలో మార్పు తీసుకురావాలన్న ఫులే ఆశయాన్ని ప్రతి యువకుడు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా ఫులే ఆశయాలను కొనియాడారు. కార్యక్రమం సామాజిక చైతన్య సందేశాలతో విజయవంతంగా ముగిసింది.

# గ్రీన్ హిల్స్ కాలనీ లో నూతన సిసి రోడ్ల పని నీ ఏఈ సూరజ్ తో కలిసి పర్యవేక్షించినా సాయికిరణ్ గౌడ్..





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ లో నూతన సి సి రోడ్ల పని తీరు ను,నాణ్యతను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కప్పెరా సాయికిరణ్ గౌడ్ జి హెచ్ఎంసి .ఏ ఈ సూరజ్ తో కలిసి పనులను పర్యవేక్షించారు.సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయలని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ అధికారులను సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో టిల్లు ముదిరాజ్ మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# నాగారం డివిజన్ లో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు..

## ---నివాళులు అర్పించినా పలు రాజకీయ ప్రముఖులు...



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలకు పలు రాజకీయ పార్టీల నాయకులు, మాజీ చైర్మన్, మాజీ కార్పొరేటర్లు నివాళులు అర్పించారు. నాగారం డివిజన్ మాజీ చైర్మన్, బీజేపీ నాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ .. మహాత్మా జ్యోతిబా పూలే, ఆయన సతీమణి కస్తూరీబా పూలే అంటరానితనాన్ని రూపుమాపడానికి, అట్టడుగు వర్గాలకు విద్యను అందించాలన్న పట్టుదలతో నిరమమైనా కృషి చేశారు. ముఖ్యంగా స్త్రీలకు విద్యను అందించాలన్న వారి పట్టుదలతో స్వంత ఖర్చులతో పాఠశాలను ఏర్పాటు చేసి,ఉచితంగా విద్యను బోధించి స్త్రీ సాధికారత కు పాల్పడ్డారు. ఈ రోజు స్త్రీలకు ప్రత్యేక కోటా కల్పించబడింది అంటే అది మహాత్మా జ్యోతిబా, కస్తూరీబా పూలే కృషి అని, పూలే సంస్కరణలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ జ్యోతిబా పూలే అడుగుజాడల్లో నడిచి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి అని నాయకులు పూలే ను కొనియాడారు. ఈ కార్యక్రమం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి బిఆర్ఎస్ అద్యక్షులు తేళ్ల శ్రీధర్ ,మాజీ కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ ,కకుట్ల అనంతరెడ్డి ,అన్నం రాజు శ్రీనివాస్, బి అర్ ఎస్ పార్టీ కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ , రాంపల్లి అశోక్ , దయాకర్ ,యువ నాయకులు ఈ సంపత్ కుమార్ నాయి తదితరులు పాల్గొన్నారు. మరియు బిఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ పలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దా సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

# ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి

## వివక్ష,బానిసత్వం పై గర్జించిన విప్లవ స్వరం మహాత్మ పూలే -సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణని ప్రతినిధి దుర్గారావు....** మహాత్మ జ్యోతి రావు గోవింద రావు పూలే 199వ జయంతి నిజాంపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పువ్వుల మాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, దళిత ఐక్యత వేదిక ఛైర్మెన్ మేకల నాగేష్, దళిత సీనియర్ నాయకులు బక్క మల్లేష్, సిపిఐ సీనియర్ నాయకులు ఆశి. యాదయ్య మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11వ తేదీన పూణేలో తోటమాలి కుటుంబంలో జన్మించారు అని గుర్తు చేశారు. తను చదువుకొని ప్రపంచానికి చదువును చేపిన గొప్ప విద్యావేత, సంఘుసంస్కర్త పూలే అని కొనియాడారు. అనంతరం సావిత్రి బాయి ని పెళ్లి చేసుకొని దళితులకు, బహుజనుల కోసం పాఠశాల నిర్మించారు అని అన్నారు. సమాజం రాళ్లు విసిరింది, చెత్త పోసింది అయినా బెదిరించింది కానీ పూలే సావిత్రి బాయి మొక్కవోని ధైర్యంతో పాఠశాల వైపు నడిచారు అని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా మహాత్మ అని బిరుదు ఇచ్చారు. సావిత్రి బాయి చదువు నేర్పించి తద్వారా మహిళకు చదువు చేపించారు. ఈ రోజు మహిళలు చదువుతున్నారు అంటే దానికి కారణం ఆ రోజు పూలే వేసిన బీజలే అని అన్నారు. చదువుతో పాటు వివక్ష, బానిసత్వం పై అనేక పోరాటాలు నిర్వహించారు. సమసమాజ స్థాపనకు అయన బాటలు బట్టలువేశారు. కనుక అయన ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల బాలకృష్ణ, సన్నీ, దుర్గయ్య, ఆశి. నర్సింగ్ రావు, బక్క ప్రేమ్, ఆశి.శ్రీను, ఆశి.జగన్, నర్సింహా, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం పద్మ దేవేందర్ రెడ్డి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి సహోదరుడు శేరి. చిన్నంరెడ్డి శ్రీవేణి దంపతుల పుత్రిక శ్రీనిభ వివాహం ప్రశాంత రెడ్డితో శనివారం హైదరాబాదులోని మియాపూర్ క్రాస్ రోడ్ లో నరెన్ నక్షత్ర కన్వెన్షన్ ( నరేన్ గార్డెన్స్) అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జగన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు యామి రెడ్డి, మహిపాల్ రెడ్డి, లింగా రెడ్డి,నాయకులు కొత్త. వెంకటేశం,కిష్ట గౌడ్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

# శ్రీ కోదండ సీతారామ దేవాలయంలో ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**పటాన్‌చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా,పఠాన్ చెరువు పట్టణం మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ కోదండ సీతారామాలయ దేవాలయంలో ప్రతి శనివారం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు,కారు రాజు నిర్వహణలో సుమారు వెయ్యి మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహిస్తున్నారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి దివ్యదర్శనాన్ని దర్శించుకుని అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. శనివారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు జవీ=ఖీ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. చింతల్ వాసులు, వేముల లక్ష్మమ్మ కి రూ. 60,000/-, గాయం సుస్మిత రెడ్డి కి రూ. 60,000/-రంగనగర్ కాలనీ , చింతల్ వాసులు, నాగరాజు కి రూ. 60,000/-కూకట్ పల్లి వాసులు, గోంగుల రాజు కి రూ. 56,500/-బాచుపల్లి వాసులు, కొర్ర సునీత రాణి కి రూ. 47,500/- ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,. కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుష్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన పుష్పాల భాస్కర్ ....





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉమ్మడి సూరారం డివిజన్ పరిధిలో పుష్పాల ఫౌండేషన్ డైరెక్టర్ పుష్పాల భాస్కర్ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ చౌరస్తా (ఉషోదయ సర్కిల్) వద్ద మరియు సూరారం విలేజ్ రోడ్డు కల్వర్టు వద్ద ప్రజల కోసం చలివేంద్రలు ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలు దాహం తీర్చుకునే విధంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీడిమెట్ల జోన్ ట్రాఫిక్ ఎసిపి కె.వెంకట్ రెడ్డి, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ నరసింహ రావు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న ఉష్ణోగ్రతల మధ్య ప్రజలకు తాగునీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని,పుష్పాల ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం పుష్పాల భాస్కర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తమ ఫౌండేషన్ తరఫున పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తూ ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకృష్ణ నగర్ వెల్ఫేర్ అధ్యక్షులు బషీరుద్దిన్ ,దళిత సంఘాల నాయకులు ప్రశాంత్, ముకుంద రావు ,తాటి రవికుమార్, డేవిడ్, సుమన్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన ఎస్.వి.ఎన్ ఈవెంట్స్ గోదాం సంఘటనా స్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతైన ఎస్ వి ఎన్ ఈవెంట్స్ కార్యాలయ సంఘటనాస్థలిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్వీఎన్ ఈవెంట్స్ ప్రోప్రెటర్, బాధితుడు వెంకటేష్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కి ప్రమాదతీరును వివరించి కన్నీటి పర్యాంత మయ్యారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ఎస్వీఎన్ ఈవెంట్స్ గోదాం కాలిన సంఘటనలో ప్రొప్రైటర్ వెంకటేష్ కు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, ప్యాక్స్ చైర్మన్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు పోలే శ్రీనివాస్, పుష్పాల భాస్కర్,మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, అలుగారి సత్య నారాయణ, సగ్గిడి శ్రీనివాస్ రావ్, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్, ధనుంజయ్, దామోదర్, రఘుపతి రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ని కలిసి వారి సమస్యను వివరించిన కూన శ్రీశైలం గౌడ్.....





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్లోని వల్లభాయ్ పటేల్ నగర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న అక్రమ ఇళ్ల నిర్మాణాలు అంటూ మున్సిపల్ సిబ్బంది జారీ చేస్తున్న జరిమానాల గురించి శని వారం మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో వారు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు, వారు గత 30 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇళ్లకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇవి అక్రమ ఇళ్ల నిర్మాణాలు అంటూ వారు మున్సిపల్ సిబ్బంది విధిస్తున్న జరిమానాలను తక్షణమే ఉపసంహరించి న్యాయం చేయాలని మంత్రి కి విన్నవించారు.. అనంతరం మంత్రి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సంజన తో మాట్లాడి ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని కమిషనర్ ని కోరారు.. అదేవిధంగా కుత్బుల్లాపూర్ డివిజన్లోని ఎమ్.ఎన్.రెడ్డి నగర్ వాసులు ఎదుర్కొంటున్న ఇంటి రిజిస్ట్రేషన్లు మరియు వారి స్థలాలను ప్రోహిబిటెడ్ జాబితా ( నిషేధిత జాబితా) చేర్చడం చేత సుమారు 150 కుటుంబాలు ఇబ్బంది పడుతున్న ఈ సమస్యను శ్రీశైలం గౌడ్ ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు..వారి సమస్యను సైతం వెనువెంటనే మంత్రి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తో మాట్లాడి ఆ ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ మరియు ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆ జాబితా నుండి తొలగించాలని కలెక్టర్ కి కోరారు...ఈ సందర్భంగా ప్రత్యేక చొరవ చూపిన మంత్రి శ్రీధర్ బాబు కి మరియు స్థానిక మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కి వల్లభాయ్ పటేల్ నగర్ వాసులు మరియు ఎం ఎన్ రెడ్డి నగర్ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో వల్లభాయ్ పటేల్ నగర్ మరియు ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, శ్రీకాంత్, మరియు సభ్యులు శేఖర్, రాము, హరిబాబు, రమణ, రమేష్ సంజీవ్ రావ్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# సామాజిక ఉద్యమ నేత మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం పోరాడాలి.... కీలుకాని లక్ష్మణ్....



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** సామాజిక ఉద్యమ నేత మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ మహిళల చదువు కోసం ముఖ్యంగా తక్కువ కులాల బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించారనీ సత్యశోధక్ సమాజ్ స్థాపించి కులరహిత సమాజం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని వితంతువుల సంక్షేమం కోసం గృహ నిర్మాణాలు చేయించి వితంతువుల పునర్వివాహాలను ప్రోత్సహించాడని అంటరానితనం నిర్మూలన కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త ఆనీ అన్నారు. భారతదేశంలో కుల వ్యవస్థ వేల సంవత్సరాల నుండి కొనసాగుతూ ఇప్పటికి బలమైన శక్తిగా ఉందని అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పుల కారణంగా కుల వ్యవస్థలోను అది నిర్వహించే పాత్రలోనూ అనేక మార్పులు వచ్చినప్పటికీ కులతత్వం కుల వ్యవస్థ ఇంకా బలంగా కొనసాగడం దురదృష్టకరమని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్పూర్తితో బిజెపి మతోన్మాద. విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పస్నుల అంజయ్య. ఐద్వా మండల అధ్యక్షురాలు రావుల స్వాతి. సిఐటియు నాయకులు కే శీను నర్సింలు. దుర్గా నాయక్. బీరయ్య. శ్రీశైలం. సాధులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా గ్రాండ్ గా "ఐ క్యాబ్స్" ట్రాన్స్ పోర్ట్ సర్వీసెస్ ప్రారంభం...



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....**పర్యావరణ పరిరక్షణతో కూడిన ఎలక్ట్రిక్ వాహనాలను అధికారంగా నేడు చేర్చిన "ఐ క్యాబ్స్" కు నా అభినందనలు : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...శనివారం 128 – చింతల్ డివిజన్ హెచ్ఎంటీ గ్రౌండ్స్ లో "ఐ కార్ ట్రాన్స్పోర్ట్ సర్వీసెస్" ఆధ్వర్యంలో నూతన ప్రవేశపెట్టిన ఈవీ వాహనాల చేర్పు కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిధిగా హాజరై వాహనాలకు జెండాను ఊపి సేవలను అధికారికంగా ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 15 సంవత్సరాల సుధీర్ఘ అనుభవంతో 100 కు పైగా కంపెనీల క్లయింట్లకు సేవలను మారుతున్న



పరిజ్ఞానానికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కంపెనీలు, ఉద్యోగులకు పాటు సురక్షితమైన, సమయపాలనతో కూడిన మంచి సర్వీసులను అందిస్తున్న "ఐ కార్ ట్రాన్స్పోర్ట్ సర్వీసెస్" ఈవీలను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు వారాల వినోద్, రాజ్ కుమార్, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయం.. మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయమని సదాశివపేట మున్సిపల్ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ అన్నారు. శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, పురపాలక సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోలే చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశలను ఆదర్శంగా తీసుకొని విద్యను విస్తరించడంలో, సామాజిక అసమాన తలను తొలగించడంలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ,మున్సిపల్ కౌన్సిలర్ లు,నాయకులు కోడూరి శరత్, తుకారాం,రాయపాడు రమేష్,గుండు రవి, పృథ్వీరాజ్,కొత్తగొల్ల శేఖర్,కడాలి అంజి,సాబేర్,మధు గౌడ్,భారత్, నాయకులు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మునిపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజ నరసింహ ఆదేశాల మేరకు చిన్న చెల్మెడ గ్రామము లో పెద్ద మసీదు దగ్గరా నుండి ఒగ్గు సోమయ్య ఇంటి వరకు మరియు అయ్యల జగదాంబ ఇంటి నుండి పులగం వెంకటయ్య ఇంటి వరకు చేసి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఇట్టి కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లోడి సతీష్ మాజీ మండల అధ్యక్షుడు తాటిపల్లి రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మంపల్లి సంగమేశ్వర మరియు చిన్న చెల్మెడ గ్రామ శాఖ అధ్యక్షులు కమ్మరి నర్సింలు యూత్ అధ్యక్షులు గాడికన అఖిల్ మాజీ సర్పంచ్ గాజుల బాల కిష్టయ్య మాజీ సర్పంచ్ కోవూరు పరమేశ్వర్ ఉప సర్పంచ్ ఉశెనగారి రాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డమీది రాములు సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రుద్ర అంజయ్య వార్డ్ మెంబర్ గడ్డమీది లక్ష్మీ వార్డ్ మెంబర్ మాటూరి జ్యోతి వార్డ్ మెంబర్ పెద్ది వీరన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి చిన్న సంగమేశ్వర మాటూరి అంజప్ప గాడే మల్లికార్జున మైనారిటీ అధ్యక్షులు వీణ జవీద్ వీణ . ఖదీర్ తెలుగు. ఈశ్వరయ్య ఇట్టి కార్య క్రమం చిన్న చెల్మెడ గ్రామ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ సారధ్యంలో ప్రారంభించారు. ఈ కార్య క్రమాన్ని తమ తమ విలువైన సమయాన్ని కేటాయించి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్య వాదములు తెలియజేసిన రుద్ర క్రిష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గణితశాస్త్రంలో అష్ఫర్ అహ్మద్ కు పీహెచ్.డీ



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి అష్ఫర్ అహ్మద్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రెండు గిడ్డంగుల వ్యవస్థలో క్షీణించే వస్తువుల నిల్వల నమూనాను అందిస్తుందని తెలిపారు. ఈ అధ్యయనం, నిల్వ, రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించిన రెండు గిడ్డంగుల వ్యవస్థపై దృష్టి పెడుతుందన్నారు. హరిత సాంకేతికతలను అవలంబించడం ద్వారా కార్బన్ ఉద్గారాలను ఆప్టిమైజేషన్ అంశాలపై ఒక అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, పర్యావరణ సుస్థిరతను పరిగణనలోకి తీసుకుంటూ, త్వరగా పాడైపోయే వస్తువుల నిల్వల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి ఒక అధునాతన తగ్గించడంపై ఇది గట్టిగా ప్రయత్నించినట్టు పేర్కొన్నారు. ధరపై ఆధారపడిన డిమాండ్, పాక్షిక బ్యాక్ లాగింగ్, కాలంతో పాటు మారే నిల్వ ఖర్చులు వంటి కీలకమైన ఆచరణాత్మక అంశాలను పొందుపరుస్తూ, ఈ పరిశోధన ఆధునిక సరఫరా గొలుసు నిర్వహణ కోసం ఒక సమగ్రమైన, వాస్తవికమైన ఫ్రేమ్ వర్కును అందిస్తుందని వివరించారు.

సుస్థిరత-ఆధారిత వ్యూహాలను కార్యాచరణ సామర్థ్యంతో అనుసంధానించడం ద్వారా, లాభదాయకతను పర్యావరణ బాధ్యతతో సమతుల్యం చేయాలనుకునే వ్యాపారాలకు ఈ నమూనా విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. డాక్టర్ అష్ఫర్ అహ్మద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 మండల ప్రశిక్షణ శిబిరం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి






**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 మండల ప్రశిక్షణ శిబిరం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల అభియాన్ ఏడు కాలం శాలతో కూడిన ప్రశిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజి రెడ్డి జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ మాజీ శాసనసభ్యులు విజయపాల్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ శంషాబాద్ రాజు రవి గౌడ్. ముఖ్య నాయకులు మండల అధ్యక్షులు, దశరథ్, రాజశేఖర్ గౌడ్, అనిల్ రెడ్డి, శంకర్ పాటిల్, నిజానంద్ రెడ్డి, శ్రావణ్ మండల కమిటీ, జిల్లా రాష్ట్ర పదధికారులు, సర్పంచులు, ఉపా సర్పంచ్లు, వార్డ్ మెంబెర్లు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ కార్యాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంగారెడ్డి సర్కిల్ ఆధ్వర్యంలో రీజినల్ ప్రెసిడెంట్ మునిపల్లి దశరథ్, రీజినల్ సెక్రటరీ బాలకృష్ణ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై మాట్లాడారు. సమాజంలో ఉన్న అంటరానితనం, అసమానతలను నిర్మూలించేందుకు మహాత్మ పూలే జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. కొంతమందికే పరిమితమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కృషి చేశారని గుర్తుచేశారు. సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి, తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా మహిళా విద్యకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా సమాజ మార్పు కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు పూలే అని కొనియాడారు. పూలే చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహాత్మ జ్యోతి పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి






**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్. పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని ధ్యాన్చంద్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# TSUTF కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి పూలే రావు కు ఘన నివాళి



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా TSUTF నర్సాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో TSUTF మెదక్ జిల్లా ప్రదాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, విద్యా హక్కు కోసం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత సంస్కర్తగా జ్యోతిరావు పూలే చిరస్థాయిగా నిలిచారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, సామాజిక చైతన్యానికి మార్గదర్శకుడిగా నిలిచిన పూలే గారి ఆలోచనలు నేటికీ సమాజానికి దీపస్తంభంలాంటివని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అజయ్ కుమార్, కార్యదర్శి కే రవి గారు, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, రమేష్ రాజ్, చంద్రశేఖర్, అప్పలనాయుడు, శ్రీనివాస్, నజీర్,రవి,రాంబాబు, కళా రాములు, బాల్ సింగ్ ,సత్యనారాయణ, రమేష్, యోగి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే - ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. దేశాన్ని అభివృద్ధి వైపు మరలించిన మహానుభావుల్లో పూలే ఒకరిని పేర్కొన్నారు. శనివారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతవాది అని అన్నారు. చదువు లేనిదే జ్ఞానం లేదని సత్యాన్ని గ్రహించి పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి దేశంలోని మొదటిసారిగా1848లో పూనెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్ లు నసీరుద్దీన్, బిఆర్ఎస్ నాయకులు వాదోని రాజు, ముబీన్, ఖాజా, నాగుల విజయ్, జబ్బర్, ప్రవీణ్, లతీఫ్, రామగౌడ్, రోషన్ పటేల్, అశోక్ గౌడ్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

